రూపీ@ 85.80

ఇంట్రాడేలో 53 పైసలు చివర్లో 21 పైసలు పతనం › 8

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 28.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 203 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి


శనివారం, సూర్యోదయం: 6-45, సూర్యాస్తమయం: 5-51. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 3-33 వరకు. నక్షత్రం: అనురాధ రాత్రి 10-12 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-06 నుంచి తెల్లవారుజామున 5-46 వరకు. రాహుకాలం: ఉదయం 9-31 నుంచి ఉదయం 10-54 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-45 నుంచి ఉదయం 8-14 వరకు. అమృతకాలం: ఉదయం 11-03 నుంచి పగలు 12-46 వరకు. పూర్వాషాఢ కార్తె రాత్రి 12-25 గంటలకు.





ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివదేహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్లమెంటరీ పార్టీ నేత కేఆర్ సురేశ్‌రెడ్డి, ఎంపీలు దీవకొండ దామోదర్‌రావు, వద్దిరాజు రవిచంద్ర

## దిశచూపిన దార్శనికుడికి

# తెలంగాణ జోహార్

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు బీఆర్‌ఎస్ శ్రద్ధాంజలి

### కేసీఆర్ ఆదేశాలతో ఢిల్లీకి చేరుకున్న కేటీఆర్ బృందం

### పార్థివదేహానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘన నివాళి

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన వ్యక్తులపట్ల తెలంగాణ సమాజం ఎంతటి కృతజ్ఞతాభావంతో ఉంటుందో చెప్పడానికి.. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు బీఆర్‌ఎస్ పార్టీ అర్పించిన ఘన నివాళి ఓ ఉదాహరణ. తెలంగాణ సుదీర్ఘ పోరాటం కేసీఆర్ నాయకత్వంలో రాజకీయ ఉద్యమంగా మారి మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్న కాలంలో స్వరాష్ట్ర కల సాకారమైంది. రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి మన్మోహన్ సంపూర్ణ సహకారం అందించారు. మద్దతుతోపాటు మార్గనిర్దేశనమూ చేశారు. దారి చూపిన దార్శనికుడిగా ఆయనకు తెలంగాణ సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని భావించిన కేసీఆర్.. బీఆర్‌ఎస్ తరఫున ఘన నివాళులర్పించాలని నిర్ణయించారు. అందులో భాగంగా పార్టీ ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి పంపారు.

*బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ఎంపీల బృందం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించింది. 'ఆధునిక భారత నిర్మాత' అంటూ ఘన నివాళులర్పించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సహకారాన్ని మననం చేసుకున్నది. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం జరిగే మాజీ ప్రధాని అంత్యక్రియలకూ బీఆర్‌ఎస్ నేతలు హాజరుకానున్నారు.*

**ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మన్మోహన్‌సింగ్ మద్దతు**

**కేసీఆర్ సంకల్పానికి ముచ్చటపడిన సందర్భాలెన్నో**

**రాష్ట్ర పురోగతిని చూసి.. పార్లమెంట్‌లో మురిసిన నేత**

**మన్మోహన్‌ను తెలంగాణ ఎన్నటికీ మరువదు: కేసీఆర్**

### ఢిల్లీ నిగమ్‌బోధ్ ఘాట్‌లో నేడు మాజీ ప్రధాని అంత్యక్రియలు

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): కోట్లాది మంది ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను గుర్తించి.. ఉద్యమానికి బాసటగా నిలిచిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తెలంగాణ సమాజం పక్షాన బీఆర్‌ఎస్ కృతజ్ఞతాపూర్వక నివాళులర్పిస్తున్నది. ఇందిరాగాంధీ హయాంలోనూ నెరవేరని ఈ ప్రాంత ప్రజల కల మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలో నెరవేరింది. ప్రత్యేక తెలంగాణ కోసం సాగిన సుదీర్ఘ పోరాటం కేసీఆర్ నాయకత్వంలో రాజకీయ ఉద్యమంగా మారి పార్లమెంటరీ విధానంలో విజయం సాధించింది. ఆ చారిత్రక సందర్భంలో దేశ ప్రధానిగా ఉన్నది మన్మోహన్‌సింగ్. ఉద్యమం ఉచ్ఛ దశలో సాగుతున్న తరుణంలో కేసీఆర్‌కు.. అప్పటి ప్రధాని మన్మోహన్ సంపూర్ణ సహకారం అందించారు. అలాంటి నేతకు యావత్ తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని భావించిన కేసీఆర్, రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతను చాటుకోవాలని నిర్ణయించారు. ఆ మహనీయుడికి ఘన నివాళులర్పించేందుకు బీఆర్‌ఎస్ బృందాన్ని ఢిల్లీకి పంపారు. ఇందులో భాగంగానే పార్టీ వర్కింగ్ › 3వ పేజీలో

## ఉద్యమంలో వెన్నుతట్టి ప్రోత్సహించారు

**ఆత్మస్థైర్యం కోల్పోవద్దని బాసటగా నిలిచారు**

**రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణపై వాకబు చేశారు**

**దేశానికి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన మేధావి మన్మోహన్ సింగ్ : కేటీఆర్**

నవ భారత నిర్మాత, దార్శనికుడు, అసలైన మేధావి, దయాహృదయుడు మన్మోహన్ సింగ్ పట్ల చరిత్ర దయ, కృతజ్ఞతతో ఉంటుంది. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన స్నేహితులు, కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నా. ఆయన గొప్పదనం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుంది. రెస్ట్ ఇన్ పీస్ సర్! - కేటీఆర్



తెలంగాణ రాష్ట్రావిర్భావానికి తుది అడుగులు పడిన తరుణంలో ఢిల్లీలో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌తో భేటీ అయిన ఉద్యమ నేత, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

# మళ్లీ వీఆర్వో వ్యవస్థ!

## పాత రోత పద్ధతికి కాంగ్రెస్ సర్కారు పాదులు

గతంలో రైతులను ముప్పు తిప్పలు పెట్టిన వీఆర్వో వ్యవస్థ

రాత్రికి రాత్రే పహాణీలు, రికార్డుల్లో మార్పులు చేర్పులు

పైసలు, పైరవీతో మారిన పట్టాలు

దశాబ్దాలుగా పల్లెల్ని పట్టిపీడించిన అవినీతితో హడలెత్తిన రైతులు

చెదపట్టిన వ్యవస్థను కేసీఆర్ రద్దు చేయడంతో హర్షాతిరేకాలు

రైతులపైకి వీఆర్వో వ్యవస్థను మళ్లీ రుద్దుతున్న కాంగ్రెస్ సర్కార్

రికార్డుల నిర్వహణా వారికేనట!




హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): వీఆర్వో.. ఈ పేరు వింటే ఇప్పటికీ గ్రామాల్లో రైతులు హడలిపోతున్నారు. భూ రికార్డులను నిర్వహిస్తూ రైతులకు అండగా నిలవాల్సిన వీఆర్వోల వ్యవస్థ.. అన్నదాతల నెత్తిమీద పిడుగులా, విచ్చలవిడి అవినీతికి కేరాఫ్‌గా మారింది. రాత్రికి రాత్రే భూమి రికార్డులను మార్చేసి రైతుల తలరాతను మార్చిన ఘటనలు ఎన్నో. ఫలితంగా అప్పటివరకు ఆసాములుగా ఉన్న అన్నదాతలు ఒక్క రోజులోనే జీవితం తలకిందులై రోడ్డుమీద నిలబడేవారు. అందుకే వీఆర్వోలను చూస్తే రైతులు వణికిపోయేవారు. వీఆర్వోలను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నాలు చేసేవాళ్లు. పైరవీలు, డబ్బులు › 6వ పేజీలో

### సర్వేయర్లుగా వీఆర్వోలను నియమిస్తారా?

**అవగాహన లేనివారిని నియమిస్తే సమస్యలు** › 6

**ప్రభుత్వం పునరాలోచించాలని సర్వేయర్ల డిమాండ్**

### వీఆర్వోలు, వీఆర్‌ఏలు నాట్ విల్లింగ్!

**సర్వీస్ రూల్స్ లేక తర్జన భర్జన**

**నేటితో ముగియనున్న గడువు** › 6

### ప్రభుత్వ భూమి కుదువబెట్టి 10 వేల కోట్లు!

**రేవంత్ సర్కార్ మరో భారీ అప్పు**

1.37 లక్షల కోట్లకు చేరిన కాంగ్రెస్ అప్పు

ఒక్క ఆర్బీఐ నుంచే 55,618 కోట్లు › 7

ప్రభుత్వ గ్యారెంటీ కింద 61,991 కోట్లు

గ్యారెంటీయేతర రుణాలు 10,099 కోట్లు

31న ఆర్బీఐ నుంచి మరో 409 కోట్లు






› 10

### నిరుద్యోగి ఆత్మహత్య

ఉద్యోగాల వేటలో అలసిపోయిన పట్టభద్రుడు

రైలుకింద పడి బలవన్మరణం


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 80 | 103 | 181 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 125 | 206 |

Conditions Apply.

Issued in the interest of consumers




ఆకుతోటపల్లి సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద ధర్నా చేస్తున్న పత్తి రైతులు

## సీసీఐ పత్తి కొనడంలేదని రైతుల ఆందోళన

**కొర్రీలు పెట్టి మద్దతు ధర ఎగవేస్తున్నారని ఆరోపణ**

**రంగారెడ్డి జిల్లాలో సీసీఐ కేంద్రం వద్ద రైతు ధర్నా**

**చెన్నూర్ - మంచిర్యాల హైవేపై రాస్తారోకో**

ఆమనగల్లు, డిసెంబర్ 27 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద శుక్రవారం పత్తి రైతులు ధర్నా నిర్వహించారు. నాలుగు రోజులుగా తాము తెచ్చిన పత్తిని కొనుగోలు చేయకుండా దళారులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు రైతులు వాపోతున్నారు. దళారులు తెచ్చిన పత్తికి మద్దతు ధర ఇస్తూ రైతులు తెచ్చిన పత్తికి కొర్రీలు › 7వ పేజీలో

### పాలమూరు నీళ్లివ్వకుంటే

# ఉద్యమం

- 'పాలమూరు-రంగారెడ్డి'పై కృష్ణా ట్రిబ్యునల్‌కు ఏపీ ఫిర్యాదు చేసినా పట్టని రాష్ట్ర ప్రభుత్వం
- నాడు పాలమూరు జిల్లాను దత్తత తీసుకున్న చంద్రబాబే ఇప్పుడు అన్యాయం చేస్తుండు
- రేవంత్ పాలనలో కేసులు, డైవర్షన్ డ్రామాలు
- చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి
- మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్



హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తేతెలంగాణ): బీఆర్‌ఎస్ పాలనలో 90 శాతం నిర్మించిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయడంపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వహిస్తున్నదని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. రేవంత్ ఏడాది పాలనలో ప్రతి పక్షాలు, రైతులపై కేసులు పెట్టడం, డైవర్షన్ డ్రామాలు తప్ప సాధించిందేమీలేదని దుయ్యబట్టారు. బీఆర్‌ఎస్ హయాంలో పర్యావరణ, అటవీ అనుమతులు సాధించి, అహోరాత్రులు శ్రమించి నిర్మించిన › 5వ పేజీలో